17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం | 6 మార్చి 2024 | పేజీలు : 12

కీసర గుట్ట రామ లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

# సీఎం రేవంత్‌కు ఆహ్వానం



కీసర,మేజర్ న్యూస్(మార్చి,05): కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నివాసంలో కీసర గుట్ట మిగతా 3లో

పైసా.. పైసా... కూడా పెట్టి

# ప్లాట్లను కొన్నం..



మేడిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన బాధితులు



సాయి ప్రియ నగర్‌లో కట్టడాలను కూల్చిన దృశ్యం

- ఎల్ఆర్ఎస్ పర్మిషన్‌లో ఉన్నా తప్పని తిప్పలు
- పైసలు పోయినా దక్కని ప్రతిఫలం... పేరుకే ప్రజా ప్రభుత్వం
- సాయి ప్రియ నగర్ ప్లాట్‌ల బాధితుల గగ్గోలు .

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 05): పైసా పైసా కూడబెట్టి కష్టపడి వాయిదాల పద్ధతిలో ప్లాట్లను కొనుగోలు చేశామని సాలార్జంగ్ కంచె సాయి ప్రియ నగర్ ప్లాట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పీర్జాది గూడ కార్పొరేషన్ మూడో డివిజన్ పరిధిలోని సాయి ప్రియ నగర్ సాలార్జంగ్ కంచ భూముల్లో మిగతా 5లో

# సీఎంను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే

-నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 5) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. చేవెళ్ల నియోజకవర్గానికి ఇటీవల మంజూరైన సీడీపీ నిధులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంను కలవడంతో ఎలాంటి రాజకీయ కోణం లేదని, నియోజకవర్గానికి నిధుల మంజూరు కోసమే కలిసినట్లు తెలిపారు. ఆయనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపిపి కుమారుడికి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులు



2 లో

మన ఊరు మనబడి నిర్మాణ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05): జిల్లాలో మన ఊరు మన బడి క్రింద చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పెండింగ్ పనులను పూర్తిచేయాలని, సిసి రోడ్ల నిర్మాణ పనులు, మన ఊరు మన బడి పాఠశాలలకు అవసరమయ్యే పనులను పెండింగ్లో ఉంచకుండా 100 శాతం పనులు పూర్తి చేసి ఎఫ్టిఓ జనరేట్ చేయాలని, పాఠశాలలలో ఇంకా ఏ ఏ పనులు మిగిలి ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ క్రింద పాఠశాలలలో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి నివేదిక పంపాలన్నారు. ఇంజనీర్లు, డిఇలు నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటే పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విధంగా ముందుకెళ్ళాలని, అంచనా ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మిగతా 3లో

# ఓటరు నమోదు శాతాన్ని వందశాతం పెంచాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 5): జిల్లాలో ఓటర్ నమోదు శాతాన్ని వంద శాతం పెంచేలా స్వీప్ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర స్వీప్ కన్సల్టెంట్.భవానీ శంకర్ రంగారెడ్డి జిల్లాను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన జిల్లా కలెక్టర్ శశాంకను కలిశారు. ఈ విషయం ఈ విషయంపై సమీకృతఎత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ కె. శశాంక స్వీప్ అవగాహనపై తెలంగాణ రాష్ట్ర స్వీప్ కన్సల్టెంట్.భవానీ శంకర్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి DRDO, జిల్లా విద్యా అధికారి, జిల్లా సంక్షేమ అధికారి మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్, MEPMPA మరియు ఎన్నికల సూపరింటెండెంట్, RR తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తక్కువ ఓటింగ్ నమోదు అయిన పోలింగ్ కేంద్రాల వారీగా ముఖ్యంగా యువతను ఓటర్ గా నమోదు చేసుకునేల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని, రంగారెడ్డి జిల్లాలో లోక్‌సభకు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓటర్ల సంఖ్యను పెంచడం గురించి చేపట్టావలసిన కార్యచరణ పై చర్చించారు. ఓటర్ల సంఖ్యను పెంచడం పై తెలంగాణ రాష్ట్ర కన్సల్టెంట్ శ్రీ.భవానీ శంకర్, నోడల్ అధికారి, రంగారెడ్డి,PD MEPMA, తహశీల్దార్, సరూర్‌నగర్ లకు సూచించారు. ఈ స్వీప్ అవగాహనపై సమావేశంలో జిల్లా నోడల్ అధికారి/DRDO శ్రీలత, జిల్లా విద్యా అధికారి సుషిందర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ రమణ, మరియు ఎన్నికల సూపరింటెండెంట్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఉత్కంఠకు తెర

## -వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ -గౌడ్‌పై వీగిన అవిశ్వాసం -కోరం లేకపోవడంతో

## సమావేశం రద్దు చేసిన అధికారులు, కలెక్టర్‌కు ప్రిసైడింగ్ అధికారి నివేదిక



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 5):రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో వైస్ చైర్ పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం ఎట్టకేలకు వీగిపోయింది.మంగళవారం పాలకవర్గ సమావేశానికి కౌన్సిలర్లందరూ గైర్హాజరుకావడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రిసైడింగ్ అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి ప్రకటించారు. తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితా ధన్‌రాజ్ గౌడ్‌పై 16మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెడుతూ ఫిబ్రవరి నెలలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి అనంత రెడ్డి 24 మంది కౌన్సిలర్లకు ఫాం-2 ద్వారా మార్చి 5న పాలకవర్గ సమావేశం ఉంటుందని నోటీసులు అందజేశారు. మంగళవారం ఉదయం 11గంటలకు రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి అనంతరెడ్డి, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి పాలకవర్గ సమావేశానికి ఏర్పాట్లు చేశారు.కాగా మున్సిపల్ కౌన్సిలర్లు ఎవరూ సమావేశానికి హాజరు కాకపోవడంతో సమయాన్ని మరో అరగంట సేపు పొడిగించారు.మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశం ఏర్పాటు చేసినా కౌన్సిలర్లు హాజరుకాలేదు. అవిశ్వాస తీర్మానానికి మూడింట్ల రెండొంతుల మంది అంటే (16 మంది సభ్యులు) హాజరుకావాల్సి ఉంది. కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాకపోవడం, సరైన కోరం లేకపోవడంతో సమావేశాన్ని క్యాన్సిల్ చేశారు. అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రిసైడింగ్ అనంతరెడ్డి ప్రకటించారు. తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం వీగిపోయినట్లు కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ప్రిసైడింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు

## పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

### –చేవెళ్ల డివిజన్‌లో 102శాతం పోలియో చుక్కలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 5) : పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉపధికారి దామోదర్ అన్నారు. చేవెళ్ల డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 3రోజుల పాటు నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం మంగళవారం సాయంత్రంతో ముగిసిందని తెలిపారు. పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం గతంలో కంటే పురోగతి సాధించిందన్నారు. చేవెళ్ల డివిజన్ పరిధిలోని ఆలూర్ ప్రాథమిక కేంద్రంలో 6880, చందన్‌వెల్లి 2694, మొయినాబాద్ 6947, షాబాద్ 2949, శంకర్‌పల్లి 4172, టంగటూర్ 3313 మొత్తం 26955మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యకర్తలు పనిచేసి 102శాతానికి పెంచారని తెలిపారు.

## మాజీ ఎంపిపి కుమారుడికి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 05): భారత రాష్ట్రసమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం మాడ్గుల మండల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, జర్పులతాండ మాజీ సర్పంచ్ హీరాదేవి దంపతుల కుమారుడు , బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్ నాయక్, నవ్యలు కలిసి ఆశీస్సులు తీసుకున్నట్లు బిఆర్ఎస్ జర్పులతాండ గ్రామకమిటి అధ్యక్షులు జర్పుల భాస్కర్‌నాయక్ తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ , మాజీ సర్పంచ్ హీరాదేవి, జయరాంతాండ మాజీ సర్పంచ్ రూపదేవిలాల్‌నాయక్, జర్పులతాండ మాజీ ఉపసర్పంచ్ నేనావత్ జైపాల్‌నాయక్‌లతో కలిసి మంగళవారం తెలంగాణభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విజయకుమార్ దంపతులు కలిసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించినట్లు భాస్కర్‌నాయక్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రిని కలిసినవారిలో వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు ఉన్నట్లు భాస్కర్‌నాయక్ తెలిపారు.

## బైక్ అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

### – కడ్తాల్ మండలం మక్తమాధారంలో ఘటన



కడ్తాల్, మేజర్ న్యూస్( మార్చి 05) : బైక్ అదువు తప్పి కిందపడి ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో మంగళవారం రాత్ర చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామానికి చెందిన మహేష్, చెంచు మహేష్ అనే ఇద్దరు యువకులు బైక్ పై కర్కల్ పహాడ్ లో పని నిమిత్తం వెళ్లి సాయంత్రం తిరిగి గ్రామానికి బైక్ పై వెళుతుండగా మక్తమాధారం గ్రామంలో బైక్ పై పెట్టుకున్న గడ్డపార జారీ బైక్ టైరుకు తాకడంతో బైక్ కిందపడింది. దీంతో బైక్ పై ఉన్నా ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం 108లో అమనగల్ ఆస్పత్రికి తరలించారు.

## కారు ఢీకొని మహిళ మృతి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్05):నిర్లక్ష్యపు డ్రైవింగ్ కి ఓ మహిళ మృతి చెందింది.ఈ సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం,పహాడీ షరీఫ్ గ్రామానికి చెందిన బెహరి పార్వతి(54)15 సంవత్సరాల నుండి ఆర్ సిఐలో స్వీపర్ గా పనిచేస్తుంది.అయితే ఈనెల 5న మంగళవారం ఉదయం 8 గంటలకు ఎయిర్పోర్ట్ రెస్టారెంట్ నుండి రోడ్డు దాటుతుండగా, ఓ కారు హైదరాబాద్ నుండి అజాగ్రత్తగా, నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో మహిళను ఢీ కొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషయంపై మృతురాలి కుటుంబ సభ్యులు తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పహాడీ షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చంద్రబాబును కలిసిన యాది లాల్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 5 ) టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ అండే కార్ యాదిలాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి చంద్రబాబు నాయుడు నిపూలమాలలు శాలువాలతో సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గం లో టిడిపి పార్టీ పరంగా చేస్తున్న కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు కు వివరించినట్లు యాది లాల్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి పూర్వ వైబవం తీసుకురావాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూచించినట్టు యాది లాల్ తెలిపారు.

## ఒంటరి వృద్ధురాలి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 05): మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన కొలుగురు యాదమ్మకు ఇంటి నిర్మాణానికి BSSF సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ వృాఎద్ధురాలికి 25 వేలు చెక్కు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిరుపేదలందరికీ ప్రైవేట్ సంస్థలు ఆర్థికంగా ఆదుకోవడంలో బసవరాజు శ్రీనివాసులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మా సహకారం తప్పకుండా ఉంటుందని ఆయన తెలియజేశారు.కరోనాకాలంలో 500 మాస్కులు చింతపట్ల ప్రభుత్వ పాఠశాలకు 60 వేల సొంత నిధులతో బెంచీలు డెస్కు అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు పేద ప్రజలు రుణపడి ఉంటారని ఆయనకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ శర్మ . ఇంద్ర కర్ణాకర్ రెడ్డి. మహమ్మద్ సాబేరు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజనేయులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 05): రానున్న పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు పాటించాలని సూచించారు. వచ్చే 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త, కార్యదర్శి విజయ్, జిల్లా కార్యదర్శి మల్లేష్, ప్రధానకార్యదర్శి రవి మండల అధ్యక్షుడు భరత్, గ్రామస్థులు చిందం శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు ఎండి.అయూబ్, రోనాలిని తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి



కేశంపేట్, మేజర్ న్యూస్, (మార్చ్ 5): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను లేమామిడి గోగు వెంకట్ నారాయణ రెడ్డి ,మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు ,ప్రముఖ పారిశ్రామికవేత్త కొట్టం శశివర్ధన్ రెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.. ఈ సందర్భంగా కేశంపేట మండల ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో వ్యాపారస్తులు వ్యాపారలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గమ్మను వేడుకున్నట్లు మేజర్ న్యూస్ తో తెలిపారు.

కీసర గుట్ట రామ లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

# సీఎం రేవంత్‌కు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి...

ఆలయ చైర్మన్ తటాకం నాగ లింగం శర్మ, ఈవో నరేందర్ లు ఆహ్వానం అందజేశారు.కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామివారి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభపత్రికను అందజేశారు. కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆకాంక్షించారు.మార్చి 6 నుంచి 11వరకు నిర్వహించే స్వామి వారి బ్రహ్మోత్సవాలు, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరగనుందని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను వేద పండితులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్,డిసిసి ప్రెసిడెంట్ ఎస్. హరివర్ధన్ రెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి నిర్మాణ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

● వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

మొదటిపేజీ తరువాయి...

సిసి రోడ్ల నిర్మాణ పనులు జరిగిన వాటికి తప్పని సరిగా ఎఫ్టిఓ జనరేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్, టైలెట్స్, నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి, పూర్తి అయిన వాటికి తప్పని సరిగా ఎఫ్టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సులో ఈఈ ఆర్ అండ్‌బి, డిఇఓ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లుడిఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తాండూరులో జరిగిన వివిధ ప్రోగ్రామ్సలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 05)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం నాడు స్థానికంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు పువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలసి ఆయన వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు తాండూరు పట్టణ సమీపంలోని గొల్ల చెరువు ప్రాంతంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కీ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే ఇందిరా చౌక్ లో ఏర్పాటు చేసిన చలి వెంద్రలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం కోసం ముందుకు రావాలి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, ప్రభాకర్ గౌడ్, రాము, సంతోష్‌తోపాటు పలువురు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంగార్డు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ చాంద్ పాషా నియామకం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05)ః తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీగా వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన హోంగార్డు మహమ్మద్ చాంద్ పాషా ఎన్నికయ్యారు. ఇది వరకు చాంద్ పాషా వికారాబాద్ జిల్లా హోంగార్డు అధ్యక్షులుగా పని చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర హోంగార్డు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమకమైన మహ్మద్ చాంద్ పాషా మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా హోంగార్డులకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాల నిర్వహణను పకడ్బందీగా పర్యవేక్షించాలి

● మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పొట్రూ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05)ః అభయహస్తం ఆరు గ్యారంటీ లలో భాగంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద గృహావసరాలకు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లబ్ది పొందేలా అధికారులు చొరవ చూపాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆపరేటర్ల ద్వారా నిర్ణీత సాఫ్ట్ వేర్‌లో అప్ డేట్ చేయించి ఆన్ లైన్లో పంపించారని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ గౌతం మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు విధానంపై జిల్లా కలెక్టర్ లతో మంగళవారం విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వీ, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఆయా మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లకు, ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తూ మార్గనిర్దేశం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. అయితే, ప్రజా పాలన దరఖాస్తులు అందించిన సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోలేకపోయిన దరఖాస్తుదారులకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు.

ఈ కేంద్రాల ద్వారా లబ్ధిదారుల గ్యాస్, ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ మీటర్ నెంబర్ తదితర వివరాలను సరి చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి నుండి నూతన దరఖాస్తులను సైతం సేవా కేంద్రాలలో స్వీకరించి వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని అన్నారు.ఆన్లైన్ లో అభ్యర్థి ఆధార్ నంబర్, కరెంట్ బిల్ యు ఎస్ సి నెంబర్, గ్యాస్ కనెక్షన్ కస్టమర్ ఐ డి, కన్స్యూమర్ ఐ డి లను క్రాస్ చెక్ చేసి సవరించిన కరెక్షన్ లను రిజిస్టర్ నందు తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారులు అధిక సంఖ్యలో ఉన్న చోట ఎండ తీవ్రంగా ఉన్నందున త్రాగునీరు, షామియానాలు వేసి నీడ ఉండేలా చూడాలన్నారు. బోడుప్పల్, నిజాంపేట్, జవహర్ నగర్ కార్పొరేషన్ లలో అధిక సంఖ్యలో దరఖాస్తు దారులు ఉంటారని అవసరమైతే 2 లేదా 3 కంప్యూటర్లను, అందుబాటులో ఉంచాలని, రద్దీగా ఉన్న చోట ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు దగ్గరుండి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులను ఆదేశించారు.

# పబ్లిక్ స్కూళ్ళలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05)ః హైదరాబాద్, బేగంపేట్, రామంతాపూర్ పబ్లిక్ స్కూళ్ళలో 2024-25 సంవత్సరంలో, ఒకటవ తరగతిలో ప్రవేశానికి గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు మేడ్చల్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ తెలిపారు.మంగళవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ... అభ్యర్థులు మేడ్చల్ - మల్కాజిరి జిల్లా వాస్తవ్యులై వుండాలన్నారు. అలాగే, అభ్యర్థి తల్లి దండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1,50,000లు, పట్టణ ప్రాంతాలలో రూ. 2,00,000లలోపు ఉండవలేనన్నారు. వీరి ఆదాయ, నివాస, కుల జనన ధ్రువీకరణ పత్రాలు సంబంధిత మండల తాసిల్దారులు జారీ చేసినవి అయి ఉండాలన్నారు.అదేవిధంగా అభ్యర్థులు 2017 జూన్ ఫస్ట్ నుంచి 2018 మే 31ల మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. ఇక కుటుంబములో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని, దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము మేడ్చల్ - మల్కాజిరి జిల్లాలో లభిస్తాయన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ కార్యాలయానికి ఈ నెల 11 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలన్నారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. కేవలము గిరిజన అభివృద్ధి శాఖ వారిచే స్పాన్సర్ చేయపడిన ఎస్.టి విద్యార్థులకు మాత్రమే ఉపకారవేతనము చెల్లించబడుతుందని, తమంతట తాము పాఠశాలకు దరఖాస్తులు చేసుకొనినచో వారికి ఉపకారవేతనము చెల్లినబడదన్నారు. ఈ నెల 14న సాయంత్రం 3 గంట లకు మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రజావాణి హాల్‌లో డ్రా ద్వారా అభ్యర్థుల ఎంపిక చేయబడుతుందని వినోద్ కుమార్ వెల్లడించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం

● హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



శ్రీ ఎలమ్మ కళ్యాణంలో పాల్గొన్న ఎంఎల్ఎల్ మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 05)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం యందు శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మునిరాజ్‌ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు హాజరై కళ్యాణం తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేణుక ఎల్లమ్మ మహిమలు గల తల్లియని మొక్కుకున్న ప్రతి ఒక్కరికి కోరిన కోరికలు తీర్చే తల్లని అన్నారు.కాలనీ వాసులందరు కలిసి వైభవంగా ఎల్లమ్మ కళ్యాణం నిర్వహించడం అభినందనీయమని,ఆనందంగా కాలనీ మొత్తం సందడిగా మారిందని ఇలాగే ప్రతి ఏటా నిర్వహిస్తూ, అమ్మవారి ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పి అండ్ టి కాలనీ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి,కాలనీ వాసులు మోహన్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ, నర్సిరెడ్డి,జగన్ రెడ్డి,ప్రభు బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 7నుండి 9వరకు మైసిగండిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 05): కడ్తాల్ మండలం మైసిగండి శివాలయంలో ఈనెల 7 నుండి 9వ తేది వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు తెలిపారు. ప్రతియేటా వైభవంగా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 7న విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణం, స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, 8న మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, రాత్రి 9గంటలకు శావపార్వతుల కళ్యాణమహోత్సవం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కాలములో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, తదుపరి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అదే విధంగా ఈనెల 9న వసంతోత్సవం, అవబృతం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు



తెలిపారు. ఆయా తేదిలలో నిర్వహించే స్వామివారి కార్యక్రమాలకు భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.



## పీరంచెరువులో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**కార్పొరేటర్ ఆసియాఖాజా**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 14 వ వార్డు పీరంచెరువు ఏరియాలో నీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజర్‌ను కార్పొరేటర్ ఆసియా ఖాజా కోరారు. ఈ మేరకు జలమండలి మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పీరంచెరువు ఏరియాలో నీటి సమస్య చాలా ఉందన్నారు. రాబోయే వేసవి కాలం ఓ వైపు, రంజాన్ మాసం ఉండటంతో మరింత నీటి సమస్య మరింత ఇబ్బంది పెట్టనుందన్నారు. కావున అధికారులు చొరవ చూపి ముందుచూపుగా నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల తీరును పరిశీలించిన డీఎంహెచ్ఓ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 05) : షాద్‌నగర్ నియోజకవర్గంలో సాగుతున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా బస్టాండ్‌లోని ట్రాన్సిస్ట్ పాయింట్, అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని పీపీయూనిట్‌లోగల పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో కాన్పు అయిన నలుగురు చిన్నారులకు ఆయన పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నారని, ప్రతి తల్లిదండ్రి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి కాపాడాలన్నారు. అనంతరం అయ్యప్పకాలనీలోగల హైరిస్క్ ఏరియా గుడిసెల్లోని చిన్నారులవద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఆండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి, సిబ్బంది శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 05) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఇబ్రహీంపట్నంలోని వినోద కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. సరిగ్గా 35 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను శాలువలతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఇక నుండి ఒకరికి ఒకరు పలకరింపులు ఉండాలంటూ ఫోన్ నంబర్లను తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. పూర్వ విద్యార్థులు టి సుదర్శన్ రెడ్డి, టి. రాంరెడ్డి, పి. జగన్, సిహెచ్ జంగయ్య, పి. కిషన్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, డి. భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ప్రోత్సాహం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 5) ః పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాస్ అన్నారు. తన మిత్రుడు వడ్ల శ్రీనివాస్‌చారి(జిల్లా రిపోర్టర్), తిరుపతిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని కస్తూర్భాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేల ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. తనవంతుగా రూ.10వేలు ఇస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, నాయకులు ప్రకాష్‌గౌడ్, క్రిష్ణ, పాత్రికేయులు మధు, రమేష్, సుభాష్, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, కస్తూర్భాగాంధీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## మాడ్గుల సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డిని సత్కరించిన బిజెపి నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 05): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డిని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సి.ఐని వారు శాలువాలతో సత్కరించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్భందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు ఈరమల్ల శ్రీనివాస్‌గౌడ్, బిజెపి ఎస్సీమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు, ఎస్టీమోర్చా మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ కృష్ణ తదితరులున్నారు.

## ఓంనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : ఓంనగర్ కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05) : ఓంనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కోరారు. ఈ మేరకు మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసిన రిజర్వాయర్ లైన్‌కు, కాలనీ మెయిన్ లైన్ కలుపుతామని గతంలో మాట ఇచ్చినట్లు తెలిపారు. దాని వల్ల మా కాలనీ నీటి సమస్య తీరుతుందని వారికి చెప్పారు. దానికి ఆయన త్వరగా కాలనీ నీటి సమస్య తీరుస్తామని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## వెంటనే మరమత్తులు చేపట్టాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 5) :- గత కొన్నేళ్లుగా కావ్వగుడా గ్రామం వెళ్లే దారి పూర్తి గా శిథిలావస్థలో మారిందని వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నారని కవ్వాగుడా గ్రామ మాజీ వార్డు సభ్యులు నీరటి దేవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శంషాబాద్ మండల పరిధి లోని మంగళవారం గ్రామస్తులతో కలిసి మండల ప్రజా పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీరటి దేవేందర్ మాట్లాడుతూ మండల్ పరిధిలోని రాళ్ళగూడ ఇంద్రరెడ్డి నగర్ కాలనీ నుండి కవ్వ గూడ వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో కవ్వగూడ నుంచి రోజువారీగా రవాణా జరిపే ఆటోలో స్కూల్ బస్సులు ,లారీలు ద్విచక్ర వాహనాదారులకు రోడ్డు దెబ్బతినడంతో రవాణాకి అసౌకర్యంగా మారింది రోడ్డు ప్రమాదాలకు దారితీస్తుంది వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కవ్వాగూడా వెళ్లే దారి గ్య కొన్నేళ్లుగా ఎలాంటి నూతన మార్గం కానీ కనీసం మరమ్మత్తులకు నోచుకోక పోవడం తో వాహనదారులు నిత్యం వివిధ అవసరాల కోసం ఈ మార్గం గుండా వెళ్లే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇట్టి విషయాన్ని మండల స్థాయి అధికారి , సూపిరిడెంట్ రాజేందర్ సింగ్ గ విషయాన్ని వివరించడం జరిగింది అన్నారు. వెంటనే మరమ్మతు చర్యలు చేపట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని ప్రమాదాన్ని గుర్తైతున్న గ్రామస్తులను వాహనదారులను కాపాడాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో హరీశ్ గౌడ్. మూసిన్, భారత్. పాల్గొన్నరు.

# పైసా.. పైసా... కూడా పెట్టి ప్లాట్లను కొన్నం..



కట్టడాలను కూల్చివేయకుండా అధికారులకు అడ్డుపడుతున్న బాధితులు



కట్టడాలను పూర్తిగా నేల మట్టం చేసిన అధికారులు

**మొదటిపేజీ తరువాయి...**

మళ్ళీ వివాదం నెలకొంది. గత కొన్ని సంవత్సరాలుగా రగులుతున్న ప్లాట్ల పంచాయియతీ సమసిపోయిందని సంబరపడ్డ ప్లాట్ల యజమానుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవో-118తో సమస్య పరిష్కారమవుతుందనుకున్న తరుణంలో సదరు భూముల్లో కట్టడాల కూల్చివేతలతో బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. సాలార్జంగ్ కంచ సాయిప్రియ నగర్ కాలనీ లో గల సర్వే నంబర్లు 10, 11 లలో వెలసిన కట్టడాలను మంగళవారం తెల్లవారుజామున రెవెన్యూ అధికారులుఇండ్లను తొలగించేందుకు పూనుకోవడంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. వందలాది మంది పోలీసుల పహార నడుమ 5 జేసీబీ యంత్రాల సాయంతో రెవెన్యూ అధికారులు కట్టడాల కూల్చివేతలను ప్రారంభించడంతో అక్కడికి చేరుకున్న ప్లాట్ల యజమానులు నెత్తీనోరు బాదుకుంటూ గగ్గోలు పెడుతున్నా పెడచెవిన పెట్టి వందలాది కట్టడాలని నేలమట్టంచేశారు. తెల్లవారుజామునే నిర్దేశిత స్థలానికి చేరుకున్న అధికారులు చుట్టూ పోలీసులను మోహరించి కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని బాదితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లలో ఇండ్లు కట్టుకుంటే అమానుషంగా కూల్చివేస్తారా అంటూ అధికారుల తీరుపై దుమ్మెత్తిపోశారు. దశాబ్దాల వివాదానికి తెరదించాలని ప్లాట్లపై తమకు యాజమాన్య హక్కులు కల్పించాలని సాయిప్రియ నగర్ సంక్షేమ సంఘం పలుమార్లు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టడం,వారి వేడుకోలుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 118తో లబ్ది చేకూర్చేందుకు ప్రయత్నించింది. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్లాట్ల యజామనులుజీవో-118 కింద క్రమబద్ధీకరణ ధరఖాస్తులు చేసుకుని ప్రభుత్వ రుసుములు సైతం చెల్లించారు. అయినా ఇప్పటికీ ధరఖాస్తులు పెండింగ్లోనే ఉండడం గమనార్హం.

**ఎల్ఆర్ఎస్ పర్మిషన్లు ఉన్నా తప్పని తిప్పలు.....**

గతంలోని గ్రామ పంచాయతీ ఉండగా ప్రస్తుత కార్పొరేషన్ నుండి ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు సైతం పొందామని సదరు బాధితులు స్పష్టం చేశారు. కొన్ని సంవత్సరాల నుండి అధికారుల తప్పిదాలు, అవినీతి వల్లే సాయిప్రియ నగర్లో వివాదం తలెత్తిందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వందల ఎకరాల్లో వెంచర్లు వెలసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు కొన్నేళ్ళ క్రితం నుంచి సీలింగ్ భూములంటూ అభ్యంతరాలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. హెచ్ఎండీఏ సైతం ఈ లేఅవుటులోని పలు ప్లాట్లకు ఎస్ఆర్ఎస్ ఇచ్చింది నిజం కాదా అంటూ నిలదీశారు.

**డబ్బులు పోయినా దక్కని ప్రతిఫలం...**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో అర్బన్ ల్యాండ్ భూముల్లో ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న వారి వేతలు తీర్చాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 118 తీసుకువచ్చి నామమాత్రపు ఫీజులతో రెగ్యులరైజు పూనుకుంది. ఈ క్రమంలోనే ఆయా జిల్లాల్లోని సుమారు 48 కాలనీలలో నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యకు తుది పరిష్కారం ఈ జీవోతో చూపింది. అయితే సాయిప్రియ నగర్ కాలనీలోని సర్వే నంబర్లు 1, 10, 11, లలోని సుమారు 30 ఎకరాల పైచిలుకు భూమి సీలింగ్ పరిధిలోనిదంటూ అధికారులు తేల్చినా జీవో ఆధారంగా తమ ప్లాట్లు తమకు దక్కుతాయని ఆశించిన మధ్య తరగతి ప్రజలకు ఊహించని రీతిలో షాక్ తగలడంతో తల్లడిల్లిపోతున్నారు. అప్పుడు ప్లాట్లు కొనడమే కాకుండా ఇప్పుడు సంబందిత ప్రజాప్రతినిధులు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అధికారులకు డబ్బులు చెల్లించినా బూడిదలో పోసిన పన్నీరయ్యాయని వాపోయారు. మొత్తంగా వందల సంఖ్యలో ప్లాట్లు ఉండగా అందులో సుమారు 75 నుండి 80 వరకు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా వాటిని వదిలేసి మిగతా వాటిని కూల్చివేయడం తో అక్కడి నుండి బాధితులు ర్యాలీగా ప్లకార్డులతో బయలుదేరి మేడిపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా బైటాంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**పేరుకే ప్రజా ప్రభుత్వం....**

ప్రజా ప్రభుత్వం అంటూనే ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నిస్తూ....చదువు రాక తెలిసో తెలియక కష్టపడి చెమటోడ్చి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్లాట్లను కొనుగోలు చేసామని, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అప్పటి ప్రభుత్వం, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు కళ్ళు మూసుకొని రిజిస్ట్రేషన్ చేశారా అని అన్నారు. అంతేకాకుండా ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ ఆర్ ఎస్ ను కూడా ఎందుకు కట్టించుకున్నారని అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కష్టపడి కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేని యెడల ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడబోమని బాధితులు వెల్లడించారు.

### దుగ్గా పూర్ అంగన్వాడీ కేంద్రంలో

# ఆగిన గుడ్ల పంపిణీ



పెద్దెముల్, మేజర్న్యూస్ (మార్చి 05): పెద్దేముల్ మండల పరిధిలో ని దుగ్గా పూర్ గ్రామంలో గత 5రోజులుగా పిల్లలకు గుడ్లు ఇవ్వడం లేదు. దీంతో పిల్లలకు గర్భిణీ స్త్రీ లకు పౌష్టికాహారా లోపం వొచ్చే ప్రమాదం కూడా ఉంది. ఇదే విషయాన్ని అంగన్వాడీ వాడి టీచర్ను ప్రశ్నించగా.... మా కేంద్రానికి గత 5రోజులు గా గుడ్లు పంపిణీ చెయ్యడం లేదని, అందుకే ఇవ్వడం లేదని సమాధానం చెపుతోంది. ఇంతకీ గుడ్ల పంపిణీ విషయం లో నిర్లక్ష్యం వహించే ది ఎవరు. 5 రోజులుగా గుడ్ల పంపిణీ విషయంలో స్పందన ఏది. ఇంత జరుగుతున్న ఇప్పటికి వరకు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించని సూపరవైజర్ మీనాక్షి,ఇప్పటికైనా గుడ్ల పంపి ణీ విషయంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తించి సమస్యను పరిష్కరించాలి అని గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.



అంగన్‌వాడీలో చిన్నారులు

## అంత్యక్రియలకు 5వేల ఆర్థిక సహాయం అందజేసిన వడ్ల నందు



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 05): వికారాబాద్ మండలం మైలార్దేవరం పల్లి గ్రామానికి చెందిన అనంతయ్య కొడుకు మరణించగా విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు అంత్యక్రియలకు హాజరై మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల నందు ఫౌండేషన్ సభ్యుడు సి.విజయ్, మాజీ ఎంపీపీ ఎల్లారెడ్డి ఉన్నారు.

# నేటి నుండి కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- కీసరగుట్ట జాతరకు 1700మంది పంచాయతి సిబ్బంది
- 1800 మంది పోలీస్ బందోబస్తు, సిసి కెమెరాలతో గట్టీ నిఘా



భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు.

**బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం, అందరి సహకారంతో విజయవంతం చేస్తాం...ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ**

కీసర,మేజర్న్యూస్: తెలంగాణలో సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభంకానున్నాయి. ఆరు రోజుల పాటు జరిగే జాతరను వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేశాయి. కీసరగుట్ట రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు నగరం నలుమూలల నుండే కాకుండా పలు ప్రాంతాల నుండి సుమారు ఐదు లక్షల భక్తులు వచ్చే అవకాశం ఉండటంలో అందుకు తగిన ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేప్పట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు నాలుగులైన్ల క్యూలైన్ల విధాన్నాని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఉత్తర, పడమటి గోపురాల ముందు ద్వారం కిందివరకు ఎండలను దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. 24గంటల పాటు కీసరగుట్ట పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామపంచాయతి, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బంది జాతరలో 17వందల మందిని షిఫ్టుల వారిగా ఏర్పాటు చేశారు. జాతర జరిగే ప్రాంతంలో భక్తులకు ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు తగిన ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం గురుకుల పాఠశాల వెనుక, ముందు భాగంలోని ఖాళీ స్థలాన్ని కేటాయించారు. విఐపి, వివిఐపిల వాహనాలను పాస్ కల్గిన వారిని జిల్లా పరిషత్, ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌ల వరకు అనుమతిస్తారు. విధ్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా 24గంటల పాటు విధ్యుత్ ఉండే లా పర్యవేక్షిస్తున్నారు. ప్రదానంగా కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, అవాంచనీయ ఘటనలు జరుగకుండా ఉండేందుకు పోలీసులు గట్టీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతమంతా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా సుమారు 18వందల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్ననున్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం...ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలియజేశారు. భక్తుల కోసం దాతల సహకారంతో క్యూలైన్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించడమే కాకుండా ప్రతి ఒక్కరి కోసం ప్రసాదాలు ఎప్పుటు అందుబాటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.



గర్భగుడిలోని స్వామివారు.



భక్తుల కోసం ఏర్పాట్లు చేసిన తడకల టాయిలెట్లు.





కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ.

జాతరకు సిద్ధం చేస్తున్న మంచినీటి ట్యాంకులు

# సందేశ్ కాళీ నిందితులను కఠినంగా శిక్షించాలి

## ఏబీవీపీ శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 5) :-భారతదేశంలో ని దేవతతో కొలుస్తారు అలాంటి భారతదేశంలోని వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖాళీ ఘటనలోనీ నిందుతులని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ జాతీయ రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో నిందితుల దిష్టిబొమ్మ దహనం చేశారు. జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... లను గౌరవించడం భారతదేశ సంస్కృతి అని లను భారతదేశంలో ఒక గోమాత, కాళికామాత, లక్ష్మీమాత, సరస్వతి మాత అంటూ దేవతలతో పోల్చే లపై జరిగే అఘాయిత్యాలను తీవ్రంగా ఖండిస్తూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళా ముఖ్యమంత్రి ఉండి మహిళల పైన ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్న ఎందుకు నోరు మెదపడం లేదంటూ మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా దేశం అంతా చర్చ జరగుతున్న ఘటన వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖాళీ. వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని అధికార పార్టీ నాయకులు, షాజహాన్ షేక్ అతని అనుచరులు అధికారాన్ని ఆసరాగా చేసుకుని సందేశ్ ఖాళీ ఒక మారు మూల గిరిజన తెగ ప్రాంతంలోని ప్రజల పై దాడులు చేయడం, మహిళలను తమ స్వంత పార్టీ కార్యాలయల్లో లైంగిక దాడుల చేయడం, హత్యాచారలకు గురి చేయడం సిగ్గు చేటన్నారు. ఆ గిరిజన తెగ కు సంబంధించిన భూములని లాక్కొని ప్రజలని హింసించిన ఇప్పటికీ కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటన పై స్పందించకపోవడం ఏంటని ఆయన మండిపడ్డారు. డాటర్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ గా చెప్పుకుంటున్న మమత బెనర్జీ మీకూ మీ పార్టీకి ఆ రాష్ట్రంలో అధికారం ఇచ్చింది దేనికేనా అని యావత్ దేశంలోని విద్యార్థి ,మహిళాలోకం అంత ప్రశ్నిస్తుంది. వెంటనే సందేశ్ ఖాళీ ఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలి. అక్కడి ప్రజలకి న్యాయం జరగాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ ప్రదీప్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్,నగర కార్యదర్శి మనీష్,భార్గవి, అనూష, రాజేశ్వరీ, సంధ్య,చరణ్. తిరుపతి. దినేష్. నవీన్. విజయ్. పవన్. తరుణ్ తదుపరి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి : రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్

కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 05): యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజిక అభివృద్ధి సాధించాలని అఖిలభారత యాదవ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్,సీఐ మక్బుల్ జానీలు అన్నారు. మండల అధ్యక్షుడు పస్పుల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో కందుకూరు మండలం యాదవ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎస్.ఐ శ్రావణ్‌కుమార్‌యాదవ్, యాదవ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...సంఘం సభ్యులు సంఘటితంగా ఉంటూ యాదవుల సమాజానికి విద్య, వృత్తి పరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్, లక్ష్మయ్య యాదవ్, సుధాకర్ యాదవ్,



మాజీ అధ్యక్షుడు కన్నయ్య గారి బాల్‌రాజ్ యాదవ్,నర్ల రాములు యాదవ్, సాటు మైసయ్య యాదవ్, నర్ల నర్సింహ యాదవ్, నర్ల రామకృష్ణ యాదవ్, పాల జనార్ధన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటగిరి యాదవ్,భిక్షపతి యాదవ్,నర్ల హనమంత్ యాదవ్,మల్లేష్, శ్రీను,వెంకటేష్ యాదవ్‌లు,పలు గ్రామాల అధ్యక్షులు జి. నగేష్ యాదవ్, రాజు యాదవ్, అంజనేయులు యాదవ్, యాదయ్య, శ్రీశైలం, సత్యం, విశ్వనాథ్, కుమార్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాదీవెన బహిరంగసభకు పార్టీ శ్రేణులంతా తరలిరావాలి

### - డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 05): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రజాదీవెన బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు తెలిపారు. ఈ బహిరంగసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాదీవెన బహిరంగసభకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సభకు ఉత్సాహంగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయానికి 1,16000 అందజేసిన... మర్రి రవీందర్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 05): మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్ గుల్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి లక్ష 16 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం ఆనందంగా ఉందని బాలాపూర్ టీవీఎస్ షోరూం అధినేత, నాదర్ గుల్ గ్రామస్తుడు మర్రి రవీందర్ రెడ్డి అన్నారు. ఇందులో తాను భాగస్వామిని అయినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, సామయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, చమన్ బిక్షపతి గౌడ్, జర్నలిస్టు హనుమంతరావు తో పాటు పలువురు నాయకులు కలిసి సన్మానించారు.



## మంచినీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి

### సామాజిక కార్యకర్త పీసరి వినయ్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05) : పీరంచెరువు, గంధంగూడ, బైరాగిగూడ గ్రామాల్లో నీటి సరఫరా సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త పీసరి వినయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. జలమండలి అధికారులు ఐదు రోజులకు ఒక సారి కేవలం గంట సేపు మాత్రమే తక్కువ ప్రెషర్‌తో వదలడం వల్ల కాలనీవాసులకు నీరు సరిపోవడం లేదన్నారు. స్థానికంగా డంపింగ్ యార్డుకు అతి సమీపంలో ఉండటంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం కావడంతో ప్రజలు జలమండలి అధికారులు విడుదల చేసే నీటి పైనే ఆధారపడుతున్నారన్నారు. జలమండలి ట్యాంకర్లు బుక్ చేస్తే 3 రోజుల తరువాత ట్యాంకర్లు వస్తున్నాయని, ప్రైవేట్ నీటి ట్యాంకరులు సరఫరా దొరకడం లేదన్నారు. సుమారు రూ.వెయ్యి నుంచి రూ.1200 ట్యాంకర్‌కు తీసుకోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని ఈ మేరకు రెండు రోజులకు ఓ సారి నీరు సరఫరా చేయాలని కోరారు.

## ఈ నెల 10న ఉచిత వైద్య శిబిరం




మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 5): శివహం ఆర్ట్స్ గ్రూప్ వారి ఆద్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 8,9,10 తేదిలలో మణికొండ మున్సిపల్‌లోని శ్రీరామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు ఆర్ట్ ఎగ్జిబిషన్ సందర్భంగా 10వ తేది ఉదయం 10 నుండి 1వరకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుచేస్తున్నామని హెల్త్ క్యాంపు బృందం ఆర్గనైజర్ బి. శివరామ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక విభాగాలకు చెందిన డాక్టర్లు వస్తారని ప్రతి పేదవారు వచ్చి వైద్య సేవలను వినియోగించుకొవాలని అన్నారు. ఉచితంగా మందులు కూడా ఇస్తామని అన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 05): మల్లన్న స్వామి కళ్యాణహోత్సవ పూజలలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్లో పాండు యాదవ్ గృహంలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శివారెడ్డి, కాలనీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మహేష్, సాగర్, ధనరాజ్ కాలనీ పెద్దలు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05) : నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్, వట్టినాగులపల్లిలో అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్ వెల్స్‌ను అధికారులు తొలగించారు.

స్థానికంగా అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్లను అధికారులు తొలగించినట్లు అధికారులు వెల్లడించారు.

# బిఓసిడబ్ల్యూ కార్డు ద్వారా కార్మికులకు ప్రయోజనం

● ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల పోరం అధ్యక్షులు గౌతాపూర్ ఎంపిటీసీ పటేల్ నరేందర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 05)ః భవన కార్మికులు కంపెనీలలో కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ బిఓసి డబ్ల్యూ కార్డు కలిగి ఉండాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల పోరం అధ్యక్షులు గౌతాపూర్ ఎంపిటీసీ పటేల్ నరేందర్ రెడ్డి అలియాస్ సాయి రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మండలం గౌతాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బిఓసి డబ్ల్యూ కార్డు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూరు నియోజకవర్గంలో అధికంగా పాలిష్ యూనిట్లు, క్వారీసు, ( గనులు ) ఉండటంతో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. వారికి అనేక ఉపయోగకరమైన పథకాలను ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వం అందులో భాగంగా ఈ కార్డు వలన వారికి ఏమైనా అపాయం జరిగిన ఎడల ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి ( ప్రమాదవశత్తు మరణిస్తే) ఆరు లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందిస్తుందని గుర్తు చేశారు. సహజ మరణం సంభవిస్తే వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు అందిస్తుందని పేర్కొన్నారు ప్రమాదవశత్తు ఏదైనా అంగవైకల్యం ఏర్పడితే వారి కుటుంబానికి 30 వేల రూపాయలు అందిస్తుందని తెలిపారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కార్మికులకు రోజుకు 300 రూపాయల చొప్పున మూడు నెలల పాటు నెలకు 4500 అందిస్తుందని తెలిపారు కావున కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య కలిగిన కార్మికులు కార్మిక గుర్తింపు కార్డును పొందాలని పేర్కొన్నారు ముఖ్యంగాఆయుష్మాన్ భారత్ కార్డ్ 202 4 పట్ల కూడా ఆసక్తి ఉంటే , మీరు అర్హతను తనిఖీ చేసి, ఆపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఈడబ్లుస్ వర్గం లేదా తక్కువ ఆదాయ సమూహం లేదా ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందినవారై ఉండాలి. మీరు యామ్‌ఐ ఎలిజిబుల్ ఎంపికను ఉపయోగించడం ద్వారా అధికారిక వెబ్‌సైట్‌లో మీ అర్హతను తనిఖీ చేసి, ఆపై మీ అర్హత గురించి తెలుసుకోవడానికి ఆధార్ కార్డ్ నంబర్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. మీరు అర్హత సాధించిన తర్వాత, దయచేసి ఆయుష్మాన్ భారత్ ఫారమ్ 2024 నింపి, ఆపై మీరే నమోదు చేసుకోండి. ఆ తర్వాత, అధికారులు మీ దరఖాస్తును ధృవీకరిస్తారు, ఆపై మీరు ఆయుష్మాన్ భారత్ జాబితా 2024లో మీ పేరును పొందుతారని పేర్కొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదే

● గత కొన్ని సంవత్సరాలు బురుజు నేలమట్టం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః గ్రామకంతం భూమిలో ఇల్లు నిర్మాణంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలు అందించడం జరుగుతుందని డిఎల్పిఓ సంధ్యారాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో బురుజు నెల మట్టం, దానికి రహదారిగా 12 ఫీట్లు తీర్మానంలో ఉన్న వదలకుండా కబ్జా చేయడం జరిగింది. గ్రామ కంతం భూమిలో ఇండ్ల నిర్మాణం పై కలెక్టర్ ఆదేశాల మేరకు ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... బురుజు నెల మట్టం, ఇండ్ల నిర్మాణంపై భూమికి, ఇంటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు ఉన్న ఇరువర్గలవారు . పంచాయతి కార్యదర్శికి అందజేయాలన్నారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, సోమలింగం, పంచాయతీ కార్యదర్శి హరిశ్వర్ రెడ్డి, గ్రామస్తులు దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల గోవర్ధన్ బాబయ్య, గురుక్క రాములు, జనార్ధన్ గౌడ్, రవిగౌడ్, సుభాన్ చాకలి అంజయ్య నల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిర ప్రసాదం పంపిణీ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః అయోధ్య రామ మందిరం ప్రసాదం ఇంటింటికి పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని బిజెపి గిరిజన నాయకులు శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని రాంసింగ్ నాయక్ తండాలో అయోధ్య రామ మందిర ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ... యావత్ భారతదేశం హిందువులు ఎన్నో సంవత్సరాలుగా అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎదురుచూసి బిజెపి ఆధ్వర్యంలో ఆ కల నెరవేయడం జరిగిందని పేర్కొన్నారు. మారుమూల తండాలకు ప్రసాదం రావడం పట్ల తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు హన్మంతు, వినోద్, సంజ్య రాహుల్, వెంకటేష్, దశరథ్ పాల్గొన్నారు.

# నేడు పరిగిలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

● హాజరు కానున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః కారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిరాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పరిగి ఎమ్మెల్యే నివాసం దగ్గర ఉదయం 11 గంటలకు సన్నాక సమావేశం ఉంటుంది కాబట్టి దోమ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

# నేడు పరిగిలో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

● కుల్కచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః నేడు ఉదయం 11 గంటల సమయంలో పరిగి నియోజకవర్గ కేంద్రంలోనీ ఎమ్మెల్యే నివాసంలో చేవెళ్ల పార్లమెంటరీ పార్టీ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిగిలో నిర్వహించే ఇట్టి సమావేశానికి వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీతామహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలో ని ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ఇట్టి సమావేశానికి సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

● పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారివేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను గ్రామపంచాయతీ కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా చేత్త పారివేస్తే 5వేల వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెత్తను పంచాయితీ ట్రాక్టర్ కు అప్పగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని
# భారీ మెజారిటీతో గెలిపిద్దాం

● రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ చామల. రఘుపతి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రఘుపతి రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి అన్నారు. మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సందర్భంగా కాంగ్రెస్ విజయంలో సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైనది అని బూత్, గ్రామ, మండల కోఆర్డినేటర్లు తమ శక్తికీ మించి పనిచేసి ఇచ్చిన ప్రతి కార్యక్రమన్ని విజయవం తం చేసారాని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ఏ బాధ్యత ఇచ్చిన తూచ తప్పకుండ పాటిస్తామని వారి అడుగు జాడల్లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్‌లు యాదగిరి, రజినీకాంత్, విజయ్ కుమార్, నరేందర్, సిద్దయ్య, శ్రీకాంత్, ఆనంద్, ఆశ్రఫ్ ఆలీ, మహేందర్, సాయికుమార్, ఆనంద్, అమన్, నబీల్, అంబటి జ్ఞానేశ్వర్, పుల్లా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యసహకార సంఘం చైర్మన్‌గా నర్సింహులు



నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః

దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామ మత్స్యసహకార సంఘం చైర్మన్‌గా బోయిని నర్సింహులును ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారి శ్రీకాంత్ రెడ్డి సంఘం సభ్యులతో ఐనాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్కు ఎన్నికల అధికారి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూ... మత్స్యకారుల అభ్యున్నతి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలను ప్రతి ఒక్క సభ్యునికి అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రాములు. గోవర్ధన్, మేకలబాబయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి
# మూడు రోజుల జైలు శిక్ష

● మందుబాబులు తస్మాత్ జాగ్రత్త పట్టుబడితే అంతే సంగతి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 05)ః బషీరాబాద్ జట్టూరు యాదప్ప తండ్రి పేరు అంజిలప్ప ఇంద్రసేచేడ్ గ్రామం బషీరాబాద్ మండల వాసికి మూడురోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేస్తుండగా మద్యం తాగి వాహనాన్ని నడిపుతూ పట్టుబడినాడు. వాహనాన్ని సీజ్ చేసి, సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎన్ అశోక్ తాండూర్ ముందు హాజరు పరచగా, జడ్జిగారు మూడు రోజులకు పరిగి సబ్ జైలుకు రిమాండ్ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినచో ఇకపైన ఊసులు లెక్కపెట్టాల్సి వస్తుందని రమేష్ కుమార్ బషీరాబాద్ ఎస్.ఐ, మందుబాబులకి హెచ్చరించారు.

# మహిళలని పురుషులతో సమానంగా గౌరవించాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్(మార్చి 5) :- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోనివై ఎన్ ఆర్ గార్డెన్స్‌లోసిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన పితృస్వామిక భావజాలం మూలంగా ఆడపిల్లలు, మహిళలు తీవ్రమైన వివక్షకు గురికబడుతున్నారని ఇది మన సమాజనికి మన బిడ్డల భావిషత్ కు ఎంత మాత్రం మంచిది కాదని తెలిపారు. పుట్టుక అనేది ఎవరు తమకు తాము నిర్ణయించుకునేది కాదు కాబట్టి ?పురుష వివక్ష అనేది ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. ఏసమాజంలో అయితే లు గౌరవించబడతారో ఆ సమాజం నాగరికంగా అభివృద్ధి చెందినట్లని పేర్కొన్నారు. లను, బాలికలను సమున్నతంగా గౌరవించి వారిని ఆదరించడం ప్రతి పురుషుడి యొక్క కనీస ధర్మమని తెలిపారు. లు, తమ కుటుంభాన్ని వదిలి, తమ ఆశయాలను వదిలి పురుషునికి, పిల్లలకు, కుటుంభానికి తమ సర్వస్వం దారపోసి కుటుంభాన్ని తమ బిడ్డల భావిషత్ ను తీర్చిదిద్దటం కొరకు ఎంతో త్యాగం చేస్తారని అటువంటి లను కించపర్చటం, అగౌరవపచడం మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, జడ్పీటీసీ నీరటి తన్వి రాజు, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నీలం మోహన్ నాయక్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

## • వికారాబాద్ జిల్లా డిఆర్డిఒ పీడీ ఏ. శ్రీనివాస్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 05): దివ్యాంగులందరూ స్వయం ఉపాధి తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యనీ పెట్టుకొని వ్యాపారం చేయాలని వికారాబాద్ జిల్లా డిఆర్డిఒ పీడీ ఏ. శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం తాండూరు ఐకెపి స్త్రీ శక్తీ భవన్‌లో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ మరియు సిడ్బి అధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి, వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు 25 వేల ఆర్థిక సహాయాన్ని 37 మందికి ఇవ్వడం జరిగింది. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. సిడ్బి ప్రతినిది రామకృష్ణ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మి, పి ఎన్ శ్రీనివాస్, ఉదయ్ కె. జిల్లా కో ఆర్డినేటర్ రామేశ్వర్, ఐకెపి ఎపిఎం ఆనంద్, ఏపీవో నరోత్తం రెడ్డి కమ్యూనిటీ లీడర్లు హనుమంత్ రెడ్డి, జ్యోతి, శ్రీశైలం ,లబ్ధిదారులు రాజు మహేశ్వరి అనురాధ అయ్యో శ్యామమ్మ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలి

## • ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 05): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి అండగా ఉండాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య అన్నారు. జన్ సాహస్ మరియు అంకిత సంస్థ సహకారంతో పరిగి పట్టణంలో లేబర్ కార్డు కలిగిన ఆధారిత కుటుంబ మహిళలకు న్యాక్ మరియు కార్మిక శాఖ అధ్వర్యంలో 90 రోజులు కుట్టు మిషన్ శిక్షణ పొందిన 25 మంది మహిళలకు న్యాక్ వారిచే మంగళ వారం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు....భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు బీఓసిడబ్ల్యు ( లేబర్ కార్డు) తప్పని సరి కలిగి ఉండాల న్నారు. లేబర్ కార్డు కలిగిన కుటుంబంలో మహిళలకు ఉచితంగా 90 రోజుల శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు శిక్షణ పొంది అనంతరం వారికి కుట్టు మిషన్ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్ కూడా ఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఇంట్లో మహిళలు మరింత అభివృద్ధి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని ఉపాధితో కుటుంబం అభివృద్ధి చెందాలనేది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పరిగి లో కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటుకు కృషి చేసిన జన్ సాహస్ మరియు అంకిత సంస్థను ఆయన అభినందించారు. ఈ



కుట్టు మిషన్ అందజేస్తున్న న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య, సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్.



శిక్షణ సర్టిఫికెట్ అందజేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య, ప్రకాష్ కుమార్.

కార్యక్రమంలో జన్ సాహస్ మరియు అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, న్యాక్ ట్రైనిస్ లలిత, ప్రసాద్, రాజయ్య, సంస్థ కో ఆర్డినేటర్ రవి, తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ అందుకున్న మహిళలు.

# మాక్ పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన



ఓటు వేయడానికి క్యూలో నిలుచున్న విద్యార్థులు

కందుకూరు, మేజర్ న్యూస్ ( మార్చి 05): కందుకూరు మండలం పులిమామిడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు (ఎస్‌విఈఈపి)లో భాగంగా మంగళవారం ఉపాధ్యాయుల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహణ తీరుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు కె.విజయ, బి.జ్యోతి పర్యవేక్షణలో విద్యార్థులే ప్రిసైడింగ్ సోలింగ్ అధికారులుగా, ఎన్నికల ఏజెంట్లుగా వ్యవహరించారు. 142 విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే ఎన్నికల నిర్వహణ పోలింగ్‌పై అవగహన కల్పించడంతో విద్యార్థులకు ఎంతో దోహదపడుతాయన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, ఓటు హక్కు ఇచ్చి అందరికి సమాన విలువలు ఇచ్చారని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు విజేతగా నిలిచిన విశ్నేష్, రెండవ స్థానంలో నిలిచిన కె. మేఘనలను అభినందించారు. కార్యక్రమంలోపి. జయంతి, ఏ. లక్ష్మీనారాయణ, బిపీఎన్.ప్రసన్నదేవి, బి.శంకర్,ఎం. శ్రీవిద్య,ఎస్. రవిందర్ బాబు,ఎస్. అంబదాస్, డాక్టర్. జె.బుగ్గరాములు, జి.స్టాన్లీఎంప్రాహిం, పి. స్వామి,సీ. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



కౌంటింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# ధర్మాన్ని కాపాడితే అదే మనలను రక్షిస్తుంది

## - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 05) : ధర్మాన్ని కాపాడితే అదే మనలను రక్షిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. నేటి ప్రపంచంలో మానవుడు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడని, ఒత్తిడిని జయించేందుకు భక్తిమార్గం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఇక్కడ కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని, ఇక్కడ స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాంద్ర విశాల, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మా విలేజ్ వద్దంటూ కడా అధికారికి వినతి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 5): దుద్యాల మండలం లోని పోలెపల్లి, హకీంపేట్, లగచర్ల గ్రామాల్లో ఫార్మా విలేజ్ (కంపెనీలు) వద్దంటూ కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డికి ఆయా గ్రామాల రైతులు మంగళవారం వినతి పత్రం అందించారు. వ్యవసాయ భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని రైతులు తెలిపారు. ఫార్మా విలేజ్‌తో ఎన్నో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# చీర్యాల్ డబుల్ ఇండ్ల నిఘు తేల్చండి సారూ...

## చీర్యాల్ డబుల్ బెడ్రూం ఇండ్ల అవకతవకలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు


ప్రజా భవన్‌లో డబుల్ ఇండ్ల అన్యాయంపై ఫిర్యాదు చేసిన చీర్యాల్ భాధితులు

కీసర, మేజర్‌న్యూస్ః అప్పటి బిఆర్ఎస్ సర్కార్ చిర్యాల్ గ్రామంలో నిర్మించిన డబుల్ ఇండ్ల బాగోతంపై నిఘు తేల్చాలంటూ భాధితులు ప్రజా భవన్‌లో ఫిర్యాదు చేశారు. అసలైన పేదలు మీరే మీకే ఇస్తామని న మ్మించి గులాబి లీడర్లు వారి బందువులకు, పార్టీ వారికే పంచుకొని మాకు తీరని అన్యాయం చేశారంటే అధికారులకు గోడు వెల్లబోసుకున్నారు. మంగళవారం కీసర మండలం చీర్యాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్ నాయకత్వంలో 21మంది డబుల్ భాధితులు ప్రజాభవన్‌కు వెళ్లారు. అధికారులకు డబుల్ బెడ్ రూం ఎంపిక విధానం, గులాబి లీడ ర్ల పనితీరు, రెవన్యూ అధికారుల వ్యవహారం దాని వెనుక మాజీ మంత్రి వ్యవహారంను వివరించి డబుల్ ఎంపికలో జరిగిన అన్యాయంను రాతపూర్వకంగా అందజేశారు. డబుల్ ఎంపికకు 116మందితో లీస్టు తయ్యారు చేసి 61మందిని రాత్రికి రాత్రి నూతనంగా చేర్చి అసలైన మా 21మందికి తీరని అన్యాయం చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయం కావాలని గత నాలుగేళ్లుగా బక్కని కుమార్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం కలవడం జరిగిందని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# శివ స్వాముల పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## పెద్ద ఎత్తున హాజరైన పలువురు నేతలు


ఎమ్మెల్యేను సన్మనిస్తున్న నీరజా బాల్ రెడ్డిలు

తాండూరు మేజర్ న్యూస్ ( మార్చి 05)ః తాండూరు పట్టణంలోనీ సాయి పూర్ లో గల మున్సిపల్ కౌన్సిలర్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇన నీరజా బాల్ రెడ్డి నివాసంలో మంగళవారం నాడు జరిగిన శివ స్వాముల పూజ కార్యక్రమంలోఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నేతలతొ కలసి ఆయన పూజ కార్యక్రమం కు హాజరైనారు. మ్మెల్యే మనోహర్ రెడ్డి తమ నివాసానికి రావడంతో దంపతులైన నీరజా బాల్ రెడ్డి లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శివ స్వాముల పూజ కార్యక్రమంలొ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంట పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## వైభవంగా మల్లిఖర్జున స్వామీ కళ్యాణం మహోత్సవం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 05)ః బోడుప్పల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ పరిధిలోని రాజేష్ నగర్ కాలనీలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన మల్లన్న కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మల్లన్న కృపా కటాక్షాలు డివిజన్ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులందరికీ పోలియో చుక్కలు


ఇటుక బట్టీల దగ్గర చిన్నారులతో వైద్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః
ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరూ తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. పాల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండల పరిధిలోని మైసమ్మ గుబ్బడితండా, గాదే కాలనీ, రాంపూర్ ఇటుక బట్టిలలో 0–5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారా లేదా అని తెలుసుకొని వేసుకొని వారికి పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మూడురోజుల పాటు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేండ్లలోపు పిల్లలకు 5481 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని చెప్పారు.

# దుగ్గా పూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## ● రోడ్డు పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించిన అశోక్ రెడ్డి


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః పెద్దేముల్ మండల పరిధిలోని దుగ్గా పూర్ గ్రామంలో 5 లక్షల ఓఉఔఖీఇఉఖి నిధులతో సీసీ రోడ్డు పనులను గ్రామస్ధులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అద్యేక్షుడు అశోక్ రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ... తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో మా గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నాము అని, గ్రామాభి వృద్ధికి ఇంకా ఎన్ని నిధులు కావాలన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తీసుక వచ్చి దుగ్గా పూర్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాడానికి తన శాయ షేక్తుల కృషి చేస్తాను అని,అశోక్ రెడ్డి తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, విష్ణు వర్ధన్ రెడ్డి, అంతప్ప, గోవింద్, వడ్డె రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 5): ధరణి స్పెషల్ డ్రైవ్ ను వికారాబాద్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాల యంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా డిప్యూటి తహసీల్దార్ రవి, ఆర్ఐ మమత, సీనియర్ అసిస్టెంట్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు పెండింగులో ఉన్న ధరణీ దరకాస్తులు పరిష్కరించాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05)ః మండలాల్లో పెండింగులో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 వ తేదీ నుండి 9 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మేడ్చల్ లోని మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. నిర్ణీత గడువు లోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరును, రికార్డుల ను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహశీల్దార్ శైలజ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోటపల్లి పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు




కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 05)ః
శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్యులు మంగళవారం కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల వి ద్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులకు శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్యులు 350 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో 20 మంది విద్యార్థులకు పళ్ళు వచ్చులు ఉండడంతో మెరుగైన చికిత్సలు చేయించుకునేందుకు వికారాబాద్ లోని శ్రీ సాయి వైద్యశాలకు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం పై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య బృందం, విద్యార్థులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైల్ శిక్ష, నలుగురికి జరిమానా

## ● తీర్పు చెప్పిన మెజిస్ట్రేట్ అశోక్

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 05)ః తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు ఇన వాటిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైల్ శిక్ష, మరో నలుగు రికి మంగళవారం నాడు తాండూరు వికారాబాద్ ల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నామల అశోక్ శిక్ష విధించారు రెండు రోజుల క్రితం రాత్రి పూట మద్యం సేవించి ఆటో నడుపుతూ దొరకి పోహిన ఇంత్యాజ్ కు రెండు రోజుల జైల్ శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. అలాగే మరో నలుగురికి పదిహేను వందల రూపాయల జరిమానా విధించారు. ఈ విషయాలను తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇటీవల కాలంలో చాలా మంది పట్టుబడుతున్నారు అని ఆయన చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపి నష్టాలు కొనితెచుకోడం మంచిది కాదు అని ఇలాంటి పద్ధతులకు స్వప్తి పలుకాలి అని సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. తప్పులు చేసిన వారు చట్టాలకు దొరికిపో?వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన రాజరాజేశ్వరాలయం

## గురువారం నుండి సోమవారం వరకు బ్రహ్మోత్సవాలు







మహేశ్వరం, మేజర్‌న్యూస్(మార్చి 5): పద్మాకారంలో ఆలయం .. కింద గంగమ్మ మధ్యన రాజరాజేశ్వరి మాత అపైన త్రినేత్రుతుడు కోలువుదీరిన మహద్భుతమైన చోటు చుట్టూ పద్మరేకుల్లా 16 చిన్న చిన్న శివాలయాలు రావి, వేప, మేడిచెట్టు అల్లుకోని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం అదే మహేశ్వరంలో ని శ్రీశివగంగారాజరాజేశ్వర ఆలయం కాకతీయుల కాలంలో నిర్మితమైన ఆలయం దినాదినాభివృద్ధిచెందుతూ భక్తులకు కొంగుబంగారమైన అలలారుతుంది. ఈ కోవేళ మహేశ్వరం . గడిచుట్టూ ఆర్చిలతో పాటు మధ్యలో వున్నకోలను అద్భుతంగా నిర్మించారు.

★ఆలయ చరిత్ర : తానీషా నవాబుల వద్ద పనిచేసిన అక్కన్నమాదన్నలు 1672లో వారి పర్యటనలో బాగంగా శితిలావ్యవస్థలో వున ఈ ఆలయాన్ని పునరుద్దరించారు. అప్పటి రాజదాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలోమిటర్ల దూరంలో ఈ దేవాలయం ఉన్నది. శంషాబాద్ మండలంలోని చిన్నగొల్కొండ, పెద్దగొల్కొండ గ్రామాల మీదుగా అక్కన్నమాదన్నలు ఇక్కడికి చెరుకునే వారు. మహేశ్వరం శివగంగాలయంతో పాటు సమీపంలో కొదండరామస్వామి ఆలయం శివగంగా పుష్కరిణిని విష్ణుభగవాన్ ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్నమాదన్నలు పునర్మించినట్లు ప్రతితి. 8 ఎళ్ళకాలంలో పూర్తియినట్లు చరిత్రచెబుతుంది. 1677 లో ఈ ఆలయం పునర్మిర్మాణంలో వున్నప్పుడు శ్శైలం దర్శనానికి వె ళ్లిన చత్రపతి శివాజీ కుడా రాజరాజేశ్వరస్వామి ని దర్శించుకోని వెళ్ళినట్లు చరిత్రకారులు చెపుతున్నారు. 1687 లో హౌరంగాజేబు దాడిలో గుడి ద్వసమైనట్లు చెపుతుంటారు.

★ మహేశ్వరం పేరు పెట్టడానికి కారణం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరిస్వామి ఆలయం నెలకొల్పడంతో ఆ గ్రామానికి మహేశ్వరం అని పెరు వచ్చింది. శివగంగాలో కోలువుదిరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో వుంటుంది. దిని చుట్టూ 16 చిన్న ఆలయాలు శ్రీహరిహరేశ్వరుడు , శ్రీ మల్లీశ్వరుడు, శ్రీ అవిముక్తేశ్వరుడు, శ్రీ అఘోరే శ్వరుడు, శ్రీ అమరేశ్వరుడు, శ్రీ అమృతేశ్వరుడు, శ్రీ గంగాదేశ్వరుడు, శ్రీ ఇష్టకామేశ్వరుడు, శ్రీ ముఖేశ్వర్వడు, శ్రీ శ్రీకాళస్తిశ్వరుడు, శ్రీ ఎకాంబేశ్వరుడు, శ్రీ మణికర్ణికేశ్వరుడు, శ్రీ మహనందిశ్వరుడు, శ్రీ అమరావతిశ్వరుడు, శ్రీ కాశీపతిశీడు, శ్రీ మంగళగౌరిశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా వుంటాయి. ఆలయంలోని అష్టదిశలుగా నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగావుంటుంది. ఇక్కడ మాత్రం గంగాలో శివుడు వుండటంతో క్రింది బాగంలో రాజరాజేశ్వరి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ శివగంగాలో స్నానం అచరిస్తే వారి దోషాలు పోతాయని వారి నమ్మకం.

★మహత్యం త్రివృక్షం :

ఆలయం ముందున్న చెట్టుకు ఒక చరిత్రవుంది. రాగి, వేప, మేడిచెట్టు ఒకే చోట పెరగడంతో దిన్ని త్రివృక్షచెట్టుగా పిలుస్తారు. సంతానం కాని వారు ఈ చెట్లకు కొత్తకోబ్బరికాయ కడితే సంతానం కలుగుతుందని ఒక నమ్మకం. ఈ వృక్షం క్రిందనే నాగేద్రాలయం వున్నది.

★చరిత్రకు నిలువుటద్దం గడికోట :

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం ప్రక్కనే గడికోట నిర్మాణం నేటికి నిలిచివున్నది. కొంత శిథిలావ్యవస్థకు చేరినప్పటికి కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చిలతోపాటు మధ్యలో ఉన్న కోలను అద్భుతంగా నిర్మించారు.

★ఉత్సవా కార్యక్రమాలు 7నుండి 11 వరకు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రత్యేకంగా 7న గురువారం గణపతి పూజ, పుణ్యహవచనం, ద్వజారోహణ పూజలతో బ్రహ్మోత్సవాలు లాంచనంగా ప్రారంభమవుతాయి. 8న శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం ఉపవాస దిక్షలు, రాజరాజేశ్వర స్వామి ఏకదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన , సహస్రనామార్చన బిల్వార్చన,మంత్రపుష్పాము,మంగళహారతి,తీర్థప్రసాదములు రాత్రికి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 9న శనివారం స్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన , రాత్రకి శివపార్వతుల కళ్యాణోత్సవం, 10న ఆదివారం రుద్రహోమం, రథోస్థవం ఊరేగింపు 11న సోమవారం సాముహిక లలితా సహస్ర పరాయణం, దిపోత్సవం వంటి కార్యక్రమాలతో మహోత్సవాలతో ముగుస్తాయి.

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

**ఆలయ కమిటి చైర్మన్– అల్లే కుమార్**



శివరాత్రిబ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబుచేశామని, బ్రహ్మోత్సవాలలో బాగంగా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అనేక మంది కళాకారులతో భజన గీతాలు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భక్తులకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి

**బీజేపీ నాయకులు –పోతర్ల సుదర్శన్ యాదవ్**



సంస్కృతి సంప్రదాయాలకు దేవాలయాలు నిలువటద్దంగా నిలుస్తున్నాయని దేవాలయాలను సందర్శించడం వలన మనస్సుకు ప్రశాంతత కలుగుంది. మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాస దిక్ష చేసిన వారు జాగరణ కోరకు శివాలయాలకు వెళ్లడం ప్రతితి. అందులో శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రతేయకంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించటం వలన భక్తులు ఎక్కువగా వస్తుంటారు.

# భూదేవి నగర్ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలుకు ఘన స్వాగతం

అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: భూదేవి నగర్ స్టేషన్లో ఎంఎంటీఎస్ రైలుకు అల్వాల్ సర్కిల్ బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఘట్కేసర్ నుండి లింగంపల్లి వరకు వెళు తున్న ఎంఎంటీఎస్ రైలును భూదేవి నగర్ రైల్వే స్టేషన్ లో ఆపి ఘనంగా స్వాగతించి బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ..నగర ప్రజలకు ఎం ఎం టి ఎస్ రైళ్లను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిది , ప్రధాన నరేంద్ర మోడీ దే అన్నారు. దీని ద్వారా వివిధ ప్రాంతాలకు ప్రయా ణించే ఐటీ ఉద్యోగులకు మరింత వెసలు బాటు ఉంటుందన్నారు. ప్రయా ణికుల రద్దీని ఎంఎంటీ ఎస్ కొంత వరకు తగ్గి స్తుందని తెలిపారు. ఈ ఎంఎంటీఎస్ ఘట్కేసర్ నుంచి లింగంపల్లి వరకు (వయా మౌలాలి సనత్ నగర్ మీదుగా) ప్రయాణి కులకు అందు బాటులోకి రానున్నదని రైల్వే అధికా రులు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు మల్లికార్జున గౌడ్, దండు గుల వెంకటేష్, నిమ్మ కృాఎష్ణారెడ్డి, మాణిక్య రెడ్డి, వినయ్, శంకర్, రవి కిర ణ్, సురేందర్ రెడ్డి, దేవేం దర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సీఐగా ప్రమోద్ కుమార్ బాధ్యతల స్వీకరణ





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 5 )ఆమనగల్లు సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ గా బి. ప్రమోద్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు బదిలీపై ఇక్కడికి వచ్చిన విజయ్ కుమార్ వారం రోజులలోనే మల్టీజోన్ 2కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అల్వాల్ సిఐ గా పని చేస్తున్న బి. ప్రమోద్ కుమార్ ఆమనగల్లు సిఐ గా ఇటీవల నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ మూకలు శాంతి భద్రతల ను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆమనగల్లు ఎస్సై బలరాం సిఐ ప్రమోద్ కుమార్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా కందాల బలుదేవ రెడ్డి నియామకం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 5) : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి, కోహెడ గ్రామానికి చెందిన ఉద్యమకారులు కందాల బలుదేవ రెడ్డి నియమితులయ్యారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ బలుదేవ రెడ్డి కి నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బలుదేవ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయసాధనకు తనవంతు కృాఎషి చేస్తానని, ఉద్యమకారుల అభివృాఎద్ధికి తన వంతు సాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకముంచి ఉన్నతమైన పదవి భాధ్యతలు కట్టబెట్టినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ కు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గుర్రై యువకుడు మృతి



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (మార్చి 05): తీవ్ర మనస్థాపానికి గుర్రై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మున్సిపల్ కేంద్రానికి చెందిన జయంత్ (26) అనే యువకుడు నరసింహస్వామి దేవాలయం సమీపంలో ఓ చెట్టుకి ఉరివేసుకొని మ్రుతి చెందినట్లు తెలిపారు. మ్రుతుడు చనిపోక ముందు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకుంటున్న అని ఆరోపణ చేసి సూసైడ్ ఉత్తరంలో తెలిపారని పేర్కొన్నారు. ఈ సంఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసిపి తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం : ఎంపీపీ కృపేష్






ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 05 ): ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు పి.క్రుపేశ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృాఎద్ధిపై ఎంపీటీసీలు సభ దృా ఎష్టికి తీసుకొచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ క్రుపేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృాఎద్ధికి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే దిశగా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలకు సరిపడా ఆర్టీసి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. గతంలో వచ్చిన బస్సులను అన్ని రూట్లలో మళ్ళీ వునరుద్ధరించాలని కోరారు. గ్రామాల్లో పెండింగులో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న సీసీ రోడ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని వాటిని పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటమ్మ, తహసిల్దార్ సునీత, ఎంపీఓ లక్పతి, ఎంపీటీసీలు అచ్చన శ్రీశైలం, భరత్ రెడ్డి, ఆంజనేయులు, గంగిరెడ్డి జ్యోతి రెడ్డి, చెరుకూరి మంగా, నాగమణి, పిట్టల అనసూయ, ఈదులకంటి అరుణ, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, ఏఈ ఇంద్రసేనరెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి








మొయినాబాద్ మేజర్ న్యూస్ :విద్యార్థులు విద్యతోపాటు అని రంగాల్లో రాణించాలని ఎస్ఎస్ ఆటోమొబైల్ సీఈఓ శ్రీమాన్ అన్నారు మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్విక్టా 2024 పేరుతో మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి సాంస్కృాఎతి క్రీడా కార్యక్రమాలు మంగళవారం ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభ ప్రదర్శించాలన్నారు ఎవరికి ఏ రంగంలో ప్రతిభ నైపుణ్యం ఉందో ఇలాంటి కార్యక్రమాల ద్వారా బయటకు వస్తుందన్నారు రాష్ట్రంలోని సుమారు 50 కళాశాలల నుంచి విద్యార్థులు ఇన్విక్టాలో పాల్గొన్నారు బాస్కెట్బాల్ వాలీబాల్ కబడ్డీ త్రోబాల్ వంటి అవుట్డోర్ గేమ్స్ క్యారమ్స్ టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ ఆడారు సాంస్కృాఎతి క్రీడా కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు చెప్పారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎస్సై కిషన్ జి కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి వైస్ ప్రిన్సిపాల్ నరసయ్య డిఎస్ఏ హెడ్ ఉదయశ్రీ ఫిజికల్ డైరెక్టర్ కావేరి సాకేత్ స్పోర్ట్స్ కన్వీనర్ వినయ్ సాయి చరణ్ కల్చరల్ కన్వీనర్ శాంతి సిద్ధినేని పడిశాల ఆకాష్ హెచ్ఓడీలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌక ధార దుకాణం సీజ్ - పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటీ రఘునందన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 5 )రేషన్ దుకాణాలను డీలర్లు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. అక్రమాల కు పాల్పడే డీలర్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని జైలు కు పంపిస్తామన్నారు. మంగళ వారం ఆమనగల్లు లో రేషన్ దుకాణాలను రాష్ట్ర విజిలెన్స్ బృాఎందం తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రఘునందన్ మాట్లాడుతూ.. పరిమాణంలో వ్యత్యాసం, ఉన్న కారణంగా 2001 చౌక దుకాణాన్ని సీజ్ చేశామన్నారు. రేషన్ డీలర్ లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చౌక దుకాణాల నిర్వహణ లో అలసత్వం, ఉదాసీనత, భాధ్యతా రాహిత్యం లు పనికిరావన్నారు. డీలర్ లు రేషన్ దుకాణాల ను ఇష్టా రాజ్యంగా నిర్వహిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# శివనామస్మరణతో మార్మోగిన చాకలిగూడ

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి : ఎంపీటీసీ రెడ్డమోని అర్చన యాదయ్య







మొయినాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉండి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లువిరుస్తాయని కేతిరెడ్డిపల్లి ఎంపీటీసీ రెడ్డామోని అర్చన యాదయ్య అన్నారు మంగళవారం మండల పరిధిలోని చాకలిగూడ గ్రామంలో శివప్ప ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం కేతిరెడ్డిపల్లి ఎంపిటిసి అర్చన యాదయ్య రాచలింగం గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపిటిసి అర్చన యాదయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉన్నప్పుడే కుటుంబం సంతోషంగా ఉంటారన్నారు పిల్లలకు చిన్నతనం నుండే ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ని వివిధ గ్రామాలకు చెందిన శివ స్వాములు సన్నిధానం స్వాములు రవి గురు స్వామి కన్నె స్వాములు హర్షవర్ధన్ అఖిల్ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉద్యమ నాయకుడు బాలాజీ సింగ్‌కు అవకాశం కల్పించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 5 )తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి ఠాగూర్ బాలాజీ సింగ్ సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మహబూబ్ నగర్ శాసనమండలి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య అన్నారు. సామాన్య కార్యకర్త నుండి నేటి వరకు ప్రజలతో మమేకమై అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సామాజిక అంశాలు, రాజకీయాల పట్ల నిర్దిష్టమైనటువంటి అవగాహన ఉన్నటువంటి వ్యక్తి మచ్చలేని నాయకుడన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించి కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా శ్రేయస్సు ఉంటుందని విశ్వసించి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు గా కొనసాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచన చేసి ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని జంగయ్య అధిష్టానాన్ని కోరారు.

# మన ఊరు మన బడి క్రింద చేపట్టిన పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః జిల్లా లో మన ఊరు మన బడి క్రింద చేపట్టిన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళ వారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లా లో జరిగే మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పెండింగ్ పనులను పూర్తిచేయాలనీ, సి సి రోడ్ల నిర్మాణ పనులు మరియు మన ఊరు మన బడి పాఠశాలలకు అవసరమయ్యే పనులను పెండింగ్లో ఉంచకుండా 100 శాతం పనులు పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ , పాఠశాలలలో ఇంకా ఏ ఏ పనులు మిగిలి ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి హామీ క్రింద పాఠశాలలలో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి నివేదిక పంపాలన్నారు.

ఇంజనీర్లు, డిఇలు నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని, అంచనా ప్రాకారము పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులు జరిగిన వాటికీ తప్పని సరిగా ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్, టైలెట్స్, నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి, పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సులో ఈఈఆర్ అండ్ బి, డిఇఓ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డిఇలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ సహకార సంఘం వైస్ చైర్మన్ పై కేసు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( మార్చి 05) : తప్పుడు పాసుపుస్తకాలు సృష్టించి లేఅవుట్ లోని ప్లాట్లను అమ్ముకుంటునట్లు వచ్చిన ఫిర్యాదు పై ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి తో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదైన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ బి రాజు వర్మ తెలిపిన వివరాలు.. పోచారం మున్సిపాలిటీ పరిధి సర్వే నంబర్ 36 లో 1986వ సంవత్సరంలో 30 ఎకరాల భూమిలో ఆనంతరెడ్డి మరికొందరు కలిసి లేఅవుట్ చేసి ప్లాట్లను విక్రయించినారు. మిగిలిన కొన్ని ప్లాట్లను అనంతరెడ్డి అమ్మే ప్రయత్నం చేయగా అదే గ్రామానికి చెందిన బద్ధం నరేందర్ రెడ్డి అడ్డుకున్నాడు. 2019లో తప్పుడు ప్రొసీడింగ్ నెంబర్ తో పాసుపుస్తకాలు సృష్టించుకుని అనంతరెడ్డికి సంబంధంలేని భూమిలో ప్లాట్లు విక్రయిస్తున్నట్లు నరేందర్ రెడ్డి పోచారం ఐటీసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అందులోని ప్లాట్లను అతని భార్య, కుమారుడు, కుమార్తెలకు రిజిస్ట్రేషన్ చేయడంతో వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి తో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భూమికి సంబంధించిన వివరాలను తాశీల్దార్ నుండి సేకరించి తగు చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘట్‌కేసర్-లింగంపల్లి ఎంఎంటీఎస్ రైలు ప్రారంభం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 05):ఘట్‌కేసర్ నుంచి లింగంపల్లి వరకు ఎంఎంటీఎస్ రైలును ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో స్విచ్ఛాన్ చేసి ఎంఎంటీఎస్ సేవలు జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ లో మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏ వి ఎన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా డీఆర్ఎం బర్తేజ్ కుమార్ జైన్, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ పావని జంగయ్య హాజరై మాట్లాడారు. ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ నుంచి లింగంపల్లికి ఎంఎటిఎస్ సేవలు ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. విద్యార్థులు చిన్న వ్యాపారులు మహిళలు ఉద్యోగులు మొదలైన వారికి ఎంఎంటిఎస్ ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఘట్‌కేసర్ పోలీసులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మారుతీనగర్ కాలనీ కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(రూరల్, 05):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి శివారెడ్డిగూడ మారుతి నగర్ కాలనీ కమాన్ నిర్మాణానికి మేడ్చల్ శాసనసభ్యులుచామకూర మల్లారెడ్డి వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నైబర్ వుడ్ సెంటర్‌ల తనిఖీ





కొడంగల్, మేజర్ న్యూస్ ( మార్చి 5):

కొడంగల్ మండలంలో ఎన్ హెచ్ సి సామాజిక తనిఖీ బృందం మంగళవారం తనిఖీలు నిర్వహించారు పర్సాపూర్ హస్నాబాద్, పెద్ద నందిగామ గ్రామాల్లో సెంటర్లు ఏ విధంగా పనిచేస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ ఎవరు ఇచ్చారని అడగగా నైబర్ వుడ్ సెంటర్ వాళ్లు ఇప్పించారని తెలిపారు. నైబర్ వుడ్ సెంటర్లో దివ్యాంగులకు పాలు, గుడ్లు, పండ్లు అందించాలని తల్లిదండ్రులు కోరారు. నైబర్ వుడ్ సెంటర్ లో తమ పిల్లలకు ఫిజియోథెరపీ చేయడంతో మెరుగైన చికిత్స అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ అధికారులు బద్రి, వెంకట్, మోనమ్మ, సీఆర్పీ మంగమ్మ, యాక్టివిటీస్ సి.లక్ష్మి, ఎంఎంఎస్ అకౌంటెంట్ సి.పుష్పలత పాల్గొన్నారు.

## భూదేవి నగర్ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలుకు ఘన స్వాగతం

అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: భూదేవి నగర్ స్టేషన్లో ఎంఎంటీఎస్ రైలుకు అల్వాల్ సర్కిల్ బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఘట్కేసర్ నుండి లింగంపల్లి వరకు వెళు తున్న ఎంఎంటీఎస్ రైలును భూదేవి నగర్ రైల్వే స్టేషన్ లో ఆపి ఘనంగా స్వాగతించి బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..నగర ప్రజలకు ఎం ఎం టి ఎస్ రైళ్లను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిది , ప్రధాన నరేంద్ర మోడీ దే అన్నారు. దీని ద్వారా వివిధ ప్రాంతాలకు ప్రయా ణించే ఐటీ ఉద్యోగులకు మరింత వెసలు బాటు ఉంటుందన్నారు. ప్రయా ణికుల రద్దీని ఎంఎంటీ ఎస్ కొంత వరకు తగ్గి స్తుందని తెలిపారు. ఈ ఎంఎంటీఎస్ ఘట్కేసర్ నుంచి లింగంపల్లి వరకు (వయా మౌలాలి సనత్ నగర్ మీదుగా) ప్రయాణి కులకు అందు బాటులోకి రానున్నదని రైల్వే అధికా రులు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు మల్లికార్జున గౌడ్, దండు గుల వెంకటేష్, నిమ్మ కృష్ణారెడ్డి, మాణిక్య రెడ్డి, వినయ్, శంకర్, రవి కిర ణ్, సురేందర్ రెడ్డి, దేవేం దర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీఐగా ప్రమోద్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 5 )ఆమనగల్లు సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ గా బి. ప్రమోద్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు బదిలీపై ఇక్కడికి వచ్చిన విజయ్ కుమార్ వారం రోజులలోనే మల్టీజోన్ 2కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అల్వాల్ సిఐ గా పని చేస్తున్న బి. ప్రమోద్ కుమార్ ఆమనగల్లు సిఐ గా ఇటీవల నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ మూకలు శాంతి భద్రతల ను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆమనగల్లు ఎస్సై బలరాం సిఐ ప్రమోద్ కుమార్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా కందాల బలుదేవ రెడ్డి నియామకం

తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 5) : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి, కోహెడ గ్రామానికి చెందిన ఉద్యమకారులు కందాల బలుదేవ రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ బలుదేవ రెడ్డి కి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బలుదేవ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయసాధనకు తనవంతు కృషి చేస్తానని, ఉద్యమకారుల అభివృద్ధికి తన వంతు సాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకముంచి ఉన్నతమైన పదవి భాధ్యతలు కట్టబెట్టినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ కు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు మృతి

ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (మార్చి 05):

తీవ్ర మనస్థాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మున్సిపల్ కేంద్రానికి చెందిన జయంత్ (26) అనే యువకుడు నరసింహస్వామి దేవాలయం సమీపంలో ఓ చెట్టుకి ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు చనిపోక ముందు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకుంటున్న అని ఆరోపణ చేసి సూసైడ్ ఉత్తరంలో తెలిపారని పేర్కొన్నారు. ఈ సంఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసిపి తెలిపారు.